# గుండె గొంతున ఆగిన పొలికేక

## చూపా శివకోటి

రామస్వామికి ఆ రోజు కల్గిన ఆనందం చెప్పనలవికానిది.

ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నా, ఎన్నిసార్లు జైళ్ళకెళ్ళినా, ఉన్న ఉపాధిని 'గాంధీ' పిలుపుతో వదిలేసినా జలియన్‌వాలాబాగ్‌లమా, భగత్‌సింగ్, రాజగురులను మరవలేకపోయినా వీటి అన్నింటి ఫలితమైన స్వాతంత్ర్యం ఇవ్వాళ వచ్చింది. అందుకే ఈ అలవిమాలిన ఆనందం.

"నిజంగా మేం చూస్తామనుకోలేదు" అనుకున్నాడు రామస్వామి కళ్ళు వత్తుకుంటూ. కాళ్ళు నిజంగా గాలిలో తేలిపోతున్నట్లుగా అనిపించింది.

ఈ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తే ముందు తరాలైనా స్వేచ్ఛను చూస్తాయనుకునేవారు వల్గురూ కలిసినపుడు."

"స్వరాజ్యం" "స్వరాజ్యం" ఎంత అందంగా ఉండేది ఈ మాట పలకడానికి. ఎంత గొప్పగా అనిపించేది! వళ్ళంతా ఎలాగో అయిపోయేది. ఆ ఆవేశం ఆనందం, భావోద్రేకం అంతా ఏదో జరిగి బల్ళో పడ్డంత పరమానందం! మనని మనం పాలించుకోవడం ఇన్ని వందల సంవత్సరాల తరువాత చేయగల్గుతున్నా మన్న మాట. అంతా కష్టపడతారు. న్యాయ వర్తనంతో దేశాన్ని రత్నగర్భను చేస్తారు! ఇక్కడ పుట్టిన ప్రతివాని మొఖానా చిరునవ్వు లాస్యమాడుతుంది. కంటినిండా నిద్రపోతారు.

"బాపూ! నీ కలలు ఫలించాయయ్యా! దీన్నేం చేయాలో ఎలాచేస్తే అంతా సుఖంగా ఉంటారో! కూడా చెప్పు! పిల్లాడు మారాం చేస్తున్నాడని బొమ్మను కొనియ్యడంతోనే సరిపోదు! ఆ బొమ్మతో ఎలా ఆడుకోవాలో ఎలా భద్రంగా దాచుకోవాలో అన్నీ చెప్పాలి గదా!

ఏవేవో ఆలోచనలు...

పోరాటంలో పడ్డ ఆరాటాలూ...

అవమానాలు...

ఆత్మ స్థైర్యంతో వాటిని భరించి మౌనంగా నిరసన ద్వారా వాళ్ళ తప్పును వాళ్ళకు తెలియపరచాలి.

లాఠీదెబ్బలు పోలీసు లోహాలకు ఈడ్చుకొని వెళ్ళ డాలు ఇక ఈ జాతికి ఆ బాధలు లేవు. లెవ్వుగాక లెవ్వు. పరాయి పాలన ఒక పీడకల.

ఇలా ఊహల్లో ఉన్నాడు రామస్వామి

నాలుగూళ్ళ జనం అంతా ఆయన ఊహల్లో మెదులుతున్న స్వాతంత్ర్యం ఏదైనా ఆకృతితో కనిపి స్తుందేమోనని ఆయన చూస్తున్న వైపుగానే చూస్తుండి పోయారు.

తాతా! రాజొచ్చాడు అంది భారతి.

ఉలిక్కిపడ్డాడు... పడుతూనే "ఆ... ఇంకా రాజులున్నారు" అనుకున్నాడు.

అనుకుంటూనే "రాజును ఆయనను ఆనుకొని ఉన్న అశేష జనవాహినినీ చూసాడు! ఉద్రేకంగా అరచాడు! "వందేమాతరం" అని అన్నారంతా ముక్తకంఠంతో.

"గద్దె తయారయింది. జెండా ఎగరెద్దురు గాని రండి" అన్నాడో పెద్దమనిషి.

"వద్దు... వద్దు... ఇదిగో భారతి వస్తుంది దానితో ఎగరేయించండి" మాతరం దాస్యవిముక్తి కోసం త్యాగాలు చేసింది. ఇక మాతరం "ఇది మాదేశం దీని మేం సందునమునంగా తీర్చి దిద్దుకుంటాం" అని ప్రతిజ్ఞ చేసి కదలండి! ఏ దేష్ హమారాహై! ఏ మిట్టీ హమారా హై! ఏ మిట్టీ హమారా హై! నయా దేశ్ బనాయేంగే! హమ్ మెహనత్ కర్‌కే" అని వెళ్ళండి అన్నాడు చేయి చూపుతూ.

మన కష్టాల ఫలం ఇది. మన స్వేచ్ఛ ఫలాన్ని ప్రపంచానికి మనం చూపగలగాలి. 'వందేమాతరం' జైహింద్ అని అరచాడు! జనం గొంతులు కలిపారు వెనక్కి తిరుగుతూ...

★ ★ ★

'అమ్మా! భారతీ' అమ్మను పిలువు అన్నాడు రామస్వామి. ఆ సాయంత్రం!

'పిలిచింది భారతి' ఇద్దర్నీ కూర్చోబెట్టి.

"నేను ప్రొద్దుటే సబర్మతి ఆశ్రమానికి వెళ్తున్నాను! చేతనయింది అక్కడే చేస్తూ ఈ బ్రతుకు గడిపేస్తాను! పిల్లలు జాగ్రత్త! అని "నువ్వు తల్లివి నీకు నీ పిల్లలను గురించి చెప్పవల్సిన పని లేదు! కానీ భారతిపై నాకున్న మమకారం అలా చెప్పాలనిపించేలా చేసింది! దానికి 'భారతి' అని ఏ ముహూర్తాన పేరు పెట్టానో కానీ పదేళ్ళు నిండకముందే 'స్వతంత్ర భారతి' అయింది. మనకున్నది చూసుకుంటే మీకే లోటు ఉండదు. కాని పరిస్థితులేమైనా అనిపిస్తే భారతిని నా దగ్గరకు పంపు. నేను వస్తాను అని లేచాడు. తల్లీ బిడ్డలు నోరూ వాయా లేకుండా చూస్తుండిపోయారు! ఆ మర్నాడు బయలు దేరి వెళ్ళిపోయాడు రామస్వామి! బండి దిగి ఆశ్రమానికి చేరుకున్నాడు!

అక్కడున్న చాలామంది కార్యకర్తలతో బాగా పరిచయస్తుడు రామస్వామి! కిషన్‌ఝూ ఎదురొచ్చి ఆప్యాయంగా లోనికి తీసుకెళ్ళాడు! 'హరి' బహేనీ కూడా దగ్గరకొచ్చి కుశల ప్రశ్నలేసి రేపు 'బాపూజీ' ఇక్కడికి వస్తున్నారని చెప్పింది.

మంచిదనుకున్నాడు.

ఎన్నడూ లేని హడావుడి కనిపించింది ఆశ్రమంలో! బాపూజీ రాక విషయంలో ఈ హడావుడి ఎందుకు? అనిపించింది.

స్వాతంత్ర్యాన్ని తెచ్చేప్పుడూ చేసిన శ్రమకు అప్పుడు గౌరవించి... తోడుగా ఉండాల్సింది పోయి ఇప్పుడు ఆర్భాటమెందుకు? అనుకున్నాడు కానీ ఎవర్నీ అడగని అనలేదు...

ఎందుకు చేస్తున్నారని కూడా పెదవి విప్పి అనలేదు. చూస్తూ ఊరుకున్నాడు.

తెల్లగా తెల్లవారింది.

వెలుగురేఖలు చీకటిని పారదోలినయి.

పక్షులు మేతకోసం చెట్లను గూళ్ళను విడిచి రెక్కలు తాటిస్తూ ఆకాశానికెగిరాయి! ఆశ్రమం మాత్రం తెల్లారక ముందే మేల్కొంది. ఎవరికి పురమాయించిన పనులు వారు చకచకా నెరవేర్చు కుంటున్నారు.

'రైలు బండి ఘంట లేటు' అన్నాడు బన్నీ. రేల్లేస్టేషను దగ్గర నుంచి వచ్చి.

ఎందుకు? అంది రుమాబెన్ అసహనంగా.

'బండివస్తే గానీ వివరాలు తెలీవు' అన్నాడు బన్నీ నెమ్మదిగా.

ఆ విషయం నాకూ తెల్సు అంది కోపంగా అద్దం ముందు నుంచి బయటకొచ్చి పాపిట వత్తుకుంటూ.

"బండి లేటుకు కారణం బన్నీకెలా తెలుస్తుంది?"

ఇక ఎదురు చూద్దాం... దీనికి వితండవాదన దేనికి? అన్నాడు దురుసుగా రామస్వామి.

'కిషన్‌ఝూ' నవ్వుతూ తన పనిలో తాను మునిగిపోయాడు..

★ ★ ★

గాంధీజీ ఆశ్రమానికి వచ్చారు! రామస్వామిని గమనించి ఆగి "నువ్వు అక్కడ నుంచి ఎందుకొచ్చి నట్టు? నిన్ను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకుంటామని చెప్పారు గదా?" అనడిగాడు.

"మంత్రా? నేనా? ఈ మట్టి కోసం ఏం త్యాగం చేసానని? అయినా, ఈ జాతికి స్వతంత్రం కావాలన్నదే తప్పు! ఆ తరువాతేం కావాలో నాకు తెలీదు గదా!" అని నవ్వాడు రామస్వామి.



అలా లెక్కేసుకుంటూ పోతే ఇప్పుడు గద్దెనెక్కిన వారంతా ప్రజా సేవకులా? వాళ్ళకున్న అనుభవమేంటి? మంత్రి కావాలనే కాంక్ష తప్ప అయినా...

ఇందులో చాలా మంది జాగీరుదారులున్నారు. దేశ్‌ముఖ్‌లున్నారు! కోటీశ్వరులున్నారు! వీళ్ళందరితో పాటు పేదవాళ్ళు ఉన్నారు. అని "నీకో విషయం తెల్సా? అసలు మన దేశానికి స్వతంత్రం వచ్చింది అంటే నమ్మకం లేని వాళ్ళున్నారు" అని పెద్దగా నవ్వాడు నడుస్తూనే.

'నమ్మి అలా అనలేదెందుకు?' అని ప్రశ్నిస్తున్నారా? లేక జరుగుతున్నది తప్పు అంటున్నారా? అనడిగాడు రామస్వామి విచిత్రంగా చూస్తూ.

"నేను రెండూ అనలేకపోతున్నాను కాల గమనాన్ని సైతం ఎదిరిద్దామనే ధైర్యసాహసాలున్న నేను ఉపేక్షగా చూడడం తప్ప నోరు విప్పలేదు" అన్నాడు బాపు.

'కారణం?' అడిగాడు రామస్వామి.

"అధికారంలో ఉన్నవారికి కాని పనులను ఏ ఆయుధమూ చేతలేని నేను చేయగలనా?" అన్న అనుమానం స్వాతంత్ర్యం వచ్చాక నాకొచ్చింది! ఇది అంతకు ముందే వచ్చి ఉంటే మనం ఇప్పట్లో స్వతంత్రాన్ని పొంది ఉండేవాళ్ళమే కాదు! అన్నాడు నవ్వుతూ.

ఇంతలో ఆశ్రమం దాపుకొచ్చింది. లోనికెళ్ళి కొందర్ని పల్కరించి వచ్చి వరండాలో కూర్చున్నారు! పూర్తి అలసట కనిపిస్తుందాయన మొఖంలో! యక్షప్రశ్నలు మాని మిన్నకున్నారు అంతా! బాపు విశ్రాంతి తీసుకున్నాడు. ఆ ప్రొద్దుటే 'కిషన్‌ఝూ' ఒక వార్త తెచ్చాడు.

"పాకిస్తాన్ నుంచి మనవాళ్ళను బలవంతంగా వెళ్ళగొడుతున్నారు! వాళ్ళ ధనమాన ప్రాణాలకూ, ఆస్తిపాస్తులకూ నష్టం చేసి మరీ పాశవికంగా ప్రవర్తిస్తున్నారు! బ్రతుకు జీవుడా అని కట్టుబట్టలతో బిక్కుబిక్కుమంటూ అంతా ఇక్కడ దిగబడిపోతున్నారు" అని ఉలికిపాటు కనిపించింది బాపు మొఖంలో. 'హే రామ్' 'హే రామ్' అనుకున్నాడు ఓ క్షణం కళ్ళు మూసుకుని. రెండు మూడుసార్లు అలాగే కళ్ళు మూసుకుని కొంత విడత ధ్యానంలో కెళ్ళిపోయాడు. కళ్ళు తెరచి "వచ్చినవారికి రక్షణ ఏర్పాటు చేయాలి కదా! వేళకు ఇంత తినాలి కదా!" అన్నాడు ఇదిగో కిషన్‌ఝూ! అని పిలిచి మనం జనాభా ప్రాతిపదిక పైన విడిపోయాం. అంటే అల్ప సంఖ్యాకుల ఇష్టాయిష్టాలతో పనిలేకుండా పారద్రోలడమనా అర్థం?" అని తనలో తాను అనుకున్నాడు బాపు.

'దీన్ని ఆపడం ఎలా?'

జిన్నాతో మాటాడుదాం అనిపించి లేచాడు... ఫోను చేసి ఓ గంటలో మాటాడాడు బాపు.

"అలాంటిదేం" లేదని చెపుతున్నాడతను. కుండబద్దలు కొట్టినట్లు! ఎదురుగా వేల కుటుంబాలు అనాథలై కనిపిస్తుంటే!

"అంటే?" అన్నాడు రామస్వామి ఆవేశంతో

ఊగిపోతూ.

మొదట వచ్చినవాళ్ళను సేదదీర్చండి. ప్రేమగా ఆదరించండి. పునరావాసం కల్పించండి. ఎంతయినా వెనకాడవద్దు. మనకొచ్చిన భయం ఏం లేదు! నేను నెహ్రూ, పటేలుతో మాట్లాడతాను. ఆ 'పంత్' ఇక్కడే ఉన్నట్టున్నాడు గదా! పిలిపించండి అన్నాడు బాపు మరో ధ్యానలోకి పోతూ చూస్తూ ఉండిపోయాడు రామస్వామి.

కలకత్తాలో హిందూ ముస్లిం కొట్లాటలు ప్రారంభమయ్యాయి అన్నాడు ఝా బాపూతో. అంతులేని ఆవేదన కమ్ముకుంది. అలా వీల్లేదు మనం వేరు కాదు. నీటిని ఆపాలి అన్నాడు ఖచ్చితంగా అన్నాడు.

'ఢిల్లీ, ఆగ్రాకు కూడా విస్తరించినయి చెప్పాడు ఝా

"తక్షణం నీటిని ఆపాలి! నేను ఇది ఆగిందాకా అమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నాను అని కుపితుడై కూర్చున్నాడు. అంటే తిరిగి మాటాడలేదు. ఈ వార్త దేశమంతా దావానలంలా వ్యాపించింది.

మర్నాడు మతకలహాలకు సంబంధించిన పెద్ద ఘటనలు కనిపించలేదు. పాకిస్తాన్ నుంచి మాత్రం దిక్కు తప్పిన దీనులు దిగుతూనే ఉన్నారు. వాళ్ళు కొందరు వచ్చి బాపూని కలిసారు. వారి స్థితి చెప్పుకున్నారు. వచ్చిన వాళ్ళను ఓదార్చ లేక తనకళ్ళ నీటిని తానే తుడుచుకున్నాడు బాపు. ఆ వేళ ఆయన మనస్సు ఎంత క్షోభించిందో చెప్పలేం?

ఆ ఉపవాస దీక్షలోనే కల్లోలాలు జరిగిన ప్రాంతాలకు దర్శించేందుకు తయారయ్యాడు. ఎవరూ కాదన లేకపోయారు.

బాపు తిరుగుతూనే ఉన్నాడు! శరణార్థులు వస్తూనే ఉన్నారు. జనం నరుక్కొని చస్తూనే ఉన్నారు. ఎటు నుంచయినా బీభత్సానికి సంబంధించిన వార్తలే.

జాతి జీవనం అట్టుడికిపోయినట్లుగా ఉడికిపోతూనే ఉంది.

నిష్కారణంగా దారుణ మారణకాండ జరుగుతూనే ఉంది... ఆగలేదు.

★ ★ ★

ఈయన శాంతి వచనాలతో సత్యాగ్రహంతో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందే కానీ ఈ కిరాతకం మాత్రం ఆగడం లేదు! అన్యాయంగా అమాయకులైన జనం పాశవికతకు ఆహుతవుతున్నారు! ప్రభుత్వం ఎవరిమీదైనా చర్య తీసుకునేందుకు ఈయన అనుమతించిందేమోనని భయపడుతుంది. మరి ప్రభుత్వం ఏంచేయాలి? అన్న ప్రశ్న కొందరిలో మొలిచింది. ఈయన ఉంటే దీనికి పరిష్కారం దొరకదు. శాంతి దీన్ని ప్రశాంతి పరచలేదు. వాళ్ళు ఇంకా కొన్ని లక్షల మంది అమాయకులను పొట్టన పెట్టుకుంటారు. అనుకున్నారు మరి ఏంచేయాలి? ఎలా??

★ ★ ★

ప్రార్థన ముగించి నడచి వస్తున్న జాతిపిత బాపూజీ పాదాలంటి నమస్కరించి పిస్తోలు పేల్చాడు నాథూరాం గాడ్సే.

'హే! రామ్! హేరామ్' అంటూ నేలకొరిగాడు బాపూ...

స్వాతంత్ర్యాన్నిచ్చిన ఆశాజ్యోతి గాలిలో కలిసిపోయింది.

స్వాతంత్ర్య భావనకు చీకటి కమ్మింది... ఆ క్షణాన దేశం ఓ క్షణం కుదుపుకు లోనయి గోడుగోడని ఏడ్చింది. ఘనంగా దహన సంస్కారాలు నిర్వహించారు.

ప్రభుత్వ విధానాల వల్ల కల్లోలాలు ఆగిపోయినాయి.

రామస్వామి! అయోమయంలో పడిపోయాడు.

"జరిగింది పీడకలా!" అనిపించింది. ఇంకా ఇక్కడే ఉంటే బాపూ స్మృతులు వదలడం లేదు. ఆయన భావన భరించరానిదై బాధించసాగింది! బాపూజీ చనిపోయాడు! అని చాలాసార్లు అనుకున్నాడు తనలో తానే.

ఎందుకలా అనుకున్నాడో అతనికే తెలీదు. చివరకు సబర్మతిని వదిలెయ్యాలనుకున్నాడు.

'ఝా!'తో చెప్పి శెలవు తీసుకొని ఇంటికి బయలుదేరాడు.

ఇల్లు బాగానే ఉంది. ఇంట్లో వారూ బాగానే ఉన్నారు! రామస్వామిని బాగానే రిసీవ్ చేసుకున్నారు! గౌరవంగానే చూసారు. అలసటగా ఉండడాన ఆవేళకి విశ్రాంతి తీసుకొని గ్రంథాలయం వైపుగా నడచాడు ప్రొద్దుటే.

'కాంగ్రెస్ ఆఫీస్' అని బోర్డు కనిపించింది గ్రంథాలయం పైన'

"'గ్రంథాలయం ఆధునిక దేవాలయం' అని శ్రమించి దీన్ని నిర్మించుకుంటే ఇది కాంగ్రెస్ ఆఫీసయిందేం? దీన్నిలా మార్చిందెవరు?' అనుకుంటూ లోనికి నడిచాడు! మనసంతా పిండినట్లుగా అయింది.

సభా మందిరం మీటింగ్ హాలు తయారయి ఉంది! కనీసం పేపరైనా లేదక్కడ! ఇటుగా వచ్చాడు.

'ఎవరు కావాలి?' అని అడిగాడొకడు ఇంతలో.

'ఇక్కడున్న పెద్ద ఎవరు! బాబూ? అన్నాడు రామస్వామి.

కిసుక్కున నవ్వి! "పెద్దా?" హహహ పెద్ద నాతలూ, ప్రెసిడెంటు బాబూ అగో దాంట్లో కూచొని పంచాయితీ ఎన్నికల వ్యవహారం మాటాడుతున్నారు అన్నాడు.

అటుగా వెళ్ళబోయాడు రామస్వామి.

'ఏడికి?' అన్నాడు ఆని.

ఆగలేదు రామస్వామి.

'అగు పెద్దోళ్ళు మాటాడే కాడికి నేకేం పని' అని.

"నేను రామస్వామినిరా త్రాష్టుడా?" అన్నాడు పెద్దగా పట్టరాని కోపంతో.

"ఎవడైతే ఏందయ్యా" అని చేయి పట్టుకున్నాడు.

ఈ కేకలకు 'జకరయ్య' జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ బయటకొచ్చాడు. రామస్వామిని గమనించాడు.

'ఆరేయ్!' ఎదవనాకొడకా! అంటూ పరుగెత్తుకొని వచ్చి వాణ్ణి గుంజి ఒక్కటిచ్చి మెడపట్టి గెంటి పారేసాడు విసురుగా.

దిమ్మరపోయాడు వ్యాను! అసలేందో అర్థం అయినావక!

'దీన్ని కాంగ్రెస్ ఆఫీసుగా మార్చిందెవరు? అడిగాడు రామస్వామి నిప్పులు గక్కుతూ'.

'ఏది? నీవ్వే గదా! రెండేళ్ళయింది. 'రామలింగం రెడ్డి'. మంత్రి వచ్చినప్పుడు దీన్ని ఇది చేసి దీని పుస్తకాలూ గట్రా అటు పట్టుకపోయి జిల్లా పెద్ద గ్రంథాలయంలో కలిపిన్రు... అన్నాడు నమస్కరించి. పరామర్శించే ప్రయత్నంలో పడుతూ.

"ఈ చోటు నాది! దీన్ని గ్రంథాలయంగా తీర్చిదిద్దింది నేను! మరి దీన్ని వాడెవడురా ఇలా చేయడానికి?" అన్నాడు.

"మీరు పైకి చూడలేదు. దీన్ని కాంగ్రెస్ భవనం అనరు. 'రామస్వామి భవనం' అని పేరెట్టి మా


## టిక్కెట్టు

ఉత్తమ కళాఖండంగా ఖ్యాతివార్జించిన ఓ సినిమాకి బయల్దేరాడు సుబ్బారావు. 'హౌస్‌ఫుల్' బోర్డు వెక్కిరిస్తూ కనబడటంతో యింటి ముఖం పట్టబోయిన సుబ్బారావుకి ప్రక్కనే వున్న ఓ పెద్ద మనిషి "సార్! మా ఫామ్లీ యింకారాలేదు. ఆట మొదలయేటట్టుంది. టిక్కెట్టు కావలిస్తే తీసుకోండి" అన్నాడు. ఆర్రూపాయలిచ్చి బాల్కనీ టిక్కెట్టు తీసుకొని హాల్లోకి దారి తీసాడు సుబ్బారావు. ఎంతోమంది టిక్కెట్లు లేకా బ్లాకులో కొంటుండగా తనకు మాత్రం అసలు రేటుకే టిక్కెట్టు లభించినందుకు ఆనందంతో అతడి హృదయం గెంతులేసింది.

సినిమాని ఆద్యంతం ఆస్వాదించి బయటకి వస్తున్న సుబ్బారావు దృష్టి అనుకోకుండా హాలు గోడకి అంటించిన నోటీసుపై పడింది. అంతే! సుబ్బారావు మొహం కళావిహీనమైపోయింది. ఒక్కసారిగా అతడ్ని నీరసం ఆవరించింది.

అది 'టాక్స్‌ఫ్రీ' చిత్రమని బాల్కనీ రేటు కేవలం మూడ్రూపాయలేనని ఆనోటీసు ద్వారా తెలిసింది.

కె.వి. రామదాస్ (బరంపురం)




కొప్పుచెప్పండు అన్నాడు గొంతెత్తి పెద్దగా.

'జకరయ్యా! నీకు బుద్ధుందర్రా! నేనడిగిందేటి? అన్నాడు ఉరుముతూ. అర్థం కాలేదు జకరయ్యకు. బిత్తరపోయాడు. వీళ్ళనడుగు అని కార్యవర్గాన్ని చూపాడు. జిల్లా కార్యవర్గ సభ్యులకు ఈ పరిస్థితి బొత్తిగా మతిపోయేలా చేసింది. చమటలు పోసినయి. షావుకారు చలమయ్యా ఆడి ముందు శకుంతలా ఉన్నారు. వాళ్ళా పార్టీ కార్యవర్గం. ఫ అని వాళ్ళను చూసాడు. బ్రిటీష్ ప్రభుత్వానికి తొత్తు 'రజాక్'. ఈ భూమి వాది. దీన్ని గ్రంథాలయంగా తీర్చి దిద్దింది నేను. నేను దీన్ని ఎవరికీ ఇవ్వలేదు గదా! మరి దీన్ని మీరు పార్టీ ఆఫీసుగా మార్చడమే కాక అంత్యశ్రమకోర్చి సాధించిన గొప్ప గ్రంథాలమా ఎక్కడికో తరలించే హక్కు మీకెవరిచ్చారు. మీ ఆస్తులపై కూడా ఇలాంటి హక్కు ఇప్పుడు చేస్తున్న ప్రభుత్వానికుందా? చెప్పండ్రా అని అడిగాడు ఆవేదనగా.

"మంత్రి గారు లింగం రెడ్డి" అని జకరయ్య ఏదో అనబోతుండగా...

"చెప్పు తెగుతది" వాడి పేరెత్తితే! అసలు వాడెవడురా? అని అరిచాడు పిచ్చాడిలా ఆవేశం పట్టలేక.

మన మంత్రి గార్నింత మాటంటాడా? అనుకున్నాడు జకరయ్య. అదే బయటకంటే వందిమాగదుల మధ్య పరువు గంగపాలౌతది. ఈయనా ఆగేట్టు లేడు. పరువు పోయినాక రావటం కష్టం. అంచేత ఆయన వెనక ఉన్న పార్టీవారివైపు తిరిగి.

"ఈయనకి పిచ్చెక్కింది! పాపం! ఒకనాటి గాంధీ గారితో పాటు దేశానికి నిజంగా చానా సేవ చేసిండు. కానీ ఎట్టా? పెద్దంతరం చిన్నంతరం లేకుండా ఇట్టా మాటాడుతుంటే? మన తలలేం జేసుకుందాం. అన్నాడు జకరయ్య. వందిమాగదుల జకరయ్య మాటలలోని భావనను గమనించారు. ఇద్దరు గబుక్కున వచ్చి రామస్వామి రెక్కలు విరిచి పట్టుకున్నారు. రామస్వామి ఈ హఠాత్ పరిణామానికి రెచ్చిపోయి ఓరి! పిర్రటా గద్దెనెక్కిన పన్యాములూ! "ఛూ" అని నోటికొచ్చినట్టు మాటాడాడు. వదిలించుకొనే ప్రయత్నం చేస్తూ ఇదంతా చూసిన మంత్రిగారి బలం నోరు మూయించకపోతే ఎలా? గుట్టుగా ఉన్న మనం పలచనౌతం గదా! అనుకున్నారు.

అంటే!

'ఠపీ'న పగిలేలా ఓ దెబ్బపడింది. ఒక్క దెబ్బకే రామస్వామి బుఱ్ఱ తిరిగి మెడ వంగిపోయింది. కళ్ళు ఎటో తేలిపోయాయి. వదిలేసారు రామస్వామిని అక్కడే.

ఈ ఘర్షణ బయటకు తెలిసేలోపు.

"ప్రముఖ గాంధేయవాది రామస్వామి గారికి గుండెపోటొచ్చి పడిపోయారు. డాక్టర్ని ఇక్కడున్న వళంగా వ్రటండి" అని ఒక్కర్ని పరిగెత్తించాడు జకరయ్య. ఈ లోపు రామస్వామి ముక్కు నోరూ వందిమాగదులు గట్టిగా వాళ్ళు నిముషాలు మూసేసారు. ఆ వెంటనే జకరయ్య తన తొడపై రామస్వామి తలను పెట్టుకొని విసురుతూ కనిపించాడు. డాక్టరొచ్చి వాడి చూసి "గుండె ఆగింది" అని చెప్పి వెళ్ళిపోయాడు. పెద్దగా ఘొల్లుమన్నాడు జకరయ్య. అక్కడే కన్న కొడుకుపోయినట్టు!

భారతీ వగైరాలు పరిగెత్తుకుంటూ వచ్చారు కబురు అందగానే. వాళ్ళను ఓదార్చే ప్రయత్నం చేసారు. అధ్యక్ష వర్గం మొసలికన్నీరు కార్చుతూ వెంటనే మంత్రిగార్ని పిలిపించారు. ఘనంగా మేళతాళాలతో రామలింగం రెడ్డి గారు ముందు నడిచాడు. అంతా కలిసి రామస్వామిని కాల్చి బూడిద చేసారు మంచి గంధం చెక్కలతో.

వందగజాల స్థలంలో పార్కు వేసి ఓ స్థూపం కట్టారు పాలరాతితో. జనన మరణ తేదీలూ గట్రా చెక్కారు. రామస్వామి పేరూ చాలా అపురూపంగా మలచారు! సంతాప సభను పెద్ద ఎత్తున జరిపారు! పార్టీ ఆఫీసులో పెద్ద ఫోటో వేలాడగట్టారు. ప్రతి సంవత్సరం ఈ సభ జరిపేందుకు ఓ ట్రస్టును పెట్టారు జనం దగ్గర చందాలడిగి.

★ ★ ★

ఇదంతా చూసిన వ్యాసకు "అసలిదేంటో బొత్తిగా తలకెక్కలేదు. అసలేంటిది? అట్టా చంపారేంది? అనక ఈ మీటింగు లేంది, దండలేంది? అని జుత్తంత పీక్కున్నాడు.

అర్థం గాలేదు.

పెద్దగా అరుద్దామనుకున్నాడు? పొలికేకలు వేయాలనిపించింది. కానీ 'నోరువిప్పితే దేశసేవ నువ్వూ చేసావని ఫోటో పెట్టి దండేస్తాం జాగ్రత్త!' అన్న జకరయ్య మాట గుర్తుకొచ్చి 'కేక' గొంతులోనే ఆగిపోయింది. కళ్ళ నుండి నీరు మాత్రం ఆగకుండా జారుతూంది. అది ఆగే కన్నీరు కాదు.

## బాలల విశ్వవిద్యాలయం

బాలల కోసం 'బడి' అందుబాటులో లేని మనదేశంలో బాలల విశ్వవిద్యాలయం నెలకొల్పుతారంటే నమ్మలేం. కాని ఇది వాస్తవం. ఈ బాల విశ్వవిద్యాలయానికి రంగం సిద్ధమైంది. ఈ మధ్య న్యూఢిల్లీలో సమావేశమైన ప్రముఖ విద్యావేత్తలు దీనికి రూపకల్పన చేశారు.

బాలల కోసం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న ఆలోచన మనవాళ్ళకి చాలాకాలం నుంచి వుంది. దీనికి ఢిల్లీకి దగ్గర్లో ఫరీదాబాద్‌లో 200 ఎకరాల స్థలం కూడా సేకరించి పెట్టారు. ఈ అపూర్వ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు యాభై కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అంచనా. ప్రస్తుతానికి స్థలం (200 ఎకరాలు) ఈ యూనివర్శిటీ కోసం విరాళంగా సేకరించారు. ఈ విశ్వవిద్యాలయానికి రవీంద్రనాథ్ టాగూర్ శాంతి నికేతన్ తరహాలో రూపకల్పన జరుగుతున్నది. సాంప్రదాయేతర రీతుల్లో ఈ విశ్వవిద్యాలయంలో ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన జరుగుతుందట. ఈ విశ్వవిద్యాలయ నిర్వహణకు మార్గదర్శక సూత్రాలు రూపొందిస్తున్నారు. విశ్వవిద్యాలయంలో పదివేలమందికి విద్యనేర్పుతారు. అయితే ఏటా వెయ్యిమంది చొప్పున మాత్రమే అడ్మిషన్లు తీసుకుంటారు. అన్ని వసతులూ ఉండే ఈ విశ్వవిద్యాలయ విద్యార్థులందరికీ రెసిడెన్షియల్ సౌకర్యాలన్నీ ఉంటాయి. వీరు పదకొండేళ్ళ పాటు ఈ యూనివర్శిటీలోనే చదువుకుంటారు. చదువు పూర్తయ్యేంత వరకు ఇక్కడి విద్యార్థులకు సాంప్రదాయంగా జరిగే పరీక్షల గొడవకూడా ఉండదట.

— ఎ.ఎస్.కె. చక్రవర్తి.